RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి90 పేజీలు 04 ఆదివారం14 సెప్టెంబర్ 2025



## తెలంగాణలో ఆపరేషన్ కగార్

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వంతో సమానంగా తెలంగాణలో కూడా 'ఆపరేషన్ కగార్'ను కొనసాగిస్తున్నామని, మావోయిస్టులతో చర్చలకు ఎక్కడా తావులేదని డీజీపీ జితేందర్ చెప్పారు.గతంలో జరిగిన చర్చల వల్ల ఏం ఉపయోగం జరిగిందని ప్రశ్నించారు. చర్చలు, మావోయిస్టుల విషయంలో ఎక్కడా రాజీ పడటంలేదని చెప్పారు. సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు, మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల కిషన్‌జీ అలియాస్ కోటేశ్వరరావు భార్య పోతుల పద్మావతి అలియాస్ సుజాతక్క అలియాస్ మైనక్క ఇటీవల మహబూబ్‌నగర్ పోలీసుల ముందు అనారోగ్య కారణాలతో లొంగిపోయారు. ఈ క్రమంలో ఆమెను డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి శనివారం మీడియా ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా రూ.25 లక్షల డీడీని ఆమెకు అందజేశారు



## జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది.లోక్ అదాలత్‌లలో 11.06 లక్షల కేసులు పరిష్కారమైనట్టు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సీహెచ్ పంచాక్షరి శనివారం వెల్లడించారుతెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పీ శ్యాంకోశీ, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మౌసమీ భట్టాచార్య సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లో 11.06 లక్షల కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. ఇందులో ప్రీ లిటిగేషన్ కేసులు 3.63 లక్షలు, కోర్టుల్లో పెండింగ్ ఉన్నవి 7.43 లక్షల కేసులు పరిష్కారమయ్యాయని, లబ్ధిదారులకు రూ.595 కోట్లను పరిహారంగా ప్రకటించామని తెలిపారు.

## మణిపూర్ ప్రజలకు అండగా ఉంటా..

మన సాక్షి గొంతుక డెస్క్శాంతి, శ్రేయస్సుకు చిహ్నంగా మార్చాలని కేంద్రం ప్రయత్నిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అల్లర్లలో అట్టుడికిన మణిపూర్‌లో రెండేళ్ల తరువాత పర్యటిస్తున్న ప్రధాని మోదీకి తమ గోడును వెళ్లబోసుకున్నారు స్థానికులు.అల్లర్ల కారణంగా సర్వం కోల్పోయామని ప్రధానికి బాధితులు వివరించారు. స్కూళ్లు మూతపడడంతో విద్యకు దూరమయ్యామని చిన్నారులు ప్రధాని మోదీ ముందు కంటతడి పెట్టారు. చిన్నారుల బాధను చూసి మోదీ చలించిపోయారు. చురాచంద్‌పూర్‌లో, హింస తర్వాత నిరాశ్రయులైన ప్రజల కుటుంబాలను ప్రధాని మోదీ కలిశారు. దీనితో పాటు, ప్రధాని మణిపూర్‌కు రూ.8500 కోట్ల విలువైన ప్రాజెక్టులను బహుమతిగా ఇచ్చారు.



## రాహుల్‌పై మాట్లాడే అర్హత ఉందా?



మన సాక్షి గొంతుక డెస్క్ కేటీఆర్ స్థాయిని మించి మాట్లాడుతున్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. రాహుల్‌పై మాట్లాడే అర్హత ఉందా?అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ విషయంలో కవిత మాటలపై కేటీఆర్ సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాళేశ్వరం అంశంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



మన సాక్షి గొంతుక డెస్క్ గద్వాలలో జరిగిన "గద్వాల గర్జన" సభలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు.రేవంత్ రెడ్డికి దమ్ముంటే.. కాంగ్రెస్లోకి చేరిన పదిమంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. "ప్రజల విశ్వాసాన్ని, ఆశల్ని తుంగలో తొక్కి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మార్చిన ఎమ్మెల్యేలపై ప్రజల కోర్టు తీర్పు తప్పదు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఏ పార్టీకి చెందారో చెప్పలేని దుస్థితిలో ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు."పదిమంది ఎమ్మెల్యేలు తమ స్వార్థం కోసం పార్టీ మారారు. వారి లక్ష్యం ప్రజాసేవ కాదు, ఆస్తుల పెంపుదలే. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశాన్ని సుప్రీంకోర్టు కూడా సీరియస్గా తీసుకుంటోంది. ఉపఎన్నికలు తప్పవు. ప్రజలే బుద్ధి చెబుతారు" అని కేటీఆర్ అన్నారు.

## భారీగా ఐపీఎస్‌లు బదిలీ..

మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను చంద్రబాబు సర్కార్ బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారంఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు.

# వికలాంగుల ప్రతి నిధ్యం పై క్యాబినెట్ లో చర్చించండి...



ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 13మన సాక్షి గొంతు క :)వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం మరోసారి మంత్రి అద్దూరిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని తెలంగాణ సచివాలయంలో కలిసి స్థానిక సంస్థల నోటిఫికేషన్ రాకముందే సోమవారం జరగబోయే క్యాబినెట్ మీటింగ్ లో వికలాంగుల ప్రాతినిధ్యం పై చర్చించే విధంగా చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది. ఇప్పటికే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు రాష్ట్ర మంత్రులందరి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ ప్రభుత్వంపై ఏలాంటి ఆర్థిక భారం లేనందున మంత్రులందరూ సానుకూలంగా స్పందించే అవకాశం ఉన్నందున ఎలాగైనా వికలాంగుల ప్రాతినిధ్యం పై క్యాబినెట్ లో చర్చకు వచ్చేలా చేయాలని మంత్రిని కోరడం జరిగింది. మంత్రినీ కలిసిన ప్రతినిధి బృందంలో సాధన కమిటీ చైర్మన్ మహమ్మద్ షఫీ మొహమ్మద్ చైర్మన్ వైస్ చైర్మన్ దైనంపల్లి మల్లికార్జున్ తో పాటు సలహాదారులు తుడుం రాజేందర్ లు పాల్గొన్నారు...

# నువ్వు చూపిన మార్గం లో ఎర్రజెండా అభ్యున్నతి కి కృషి చేస్తాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ కన్నెకంటి రంగయ్య అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , వామపక్ష పార్టీల నాయకులు ఎం సి పి ఐ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య ,సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మరియు వివిధ పార్టీల నాయకులు సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే




మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహెూత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాట నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి వార్షికోత్సవ సభ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజల కండగా నిలబడ్డారని అన్నారు. పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాగిరి రద్దు చేయబడిందని జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న పాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ మహత్తర పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ పోరాటంలో అనేకమంది ముస్లింలు ముగ్దీమ్ మెూయిూద్దిన్, సోయబుల్లా ఖాన్,షేక్ బందగి తదితరులు నిజాం పాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని అన్నారు. ఈ రాష్ట్రంలో సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ చరిత్రను చరపాలని చూస్తే సూర్యునిపై ఉమ్మేసినట్టేనని అన్నారు. ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిలు దైద శ్రీను, దుబ్బారాం చంద్రయ్య, కందుకూరు కోటేష్, జటావత్ రవి నాయక్, మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్,మల్లికంటి చంద్రశేఖర్, రేవెల్లి వెంకటేశ్వర్లు, వెంపటి మహేష్, కొండేటి సామంతు, పొదిల వెంకన్న, ఎస్కే జానీ, దొరపల్లి మల్లయ్య, దుబ్బ కొండల్, అనిల్, రంగా, కమల, మంగ, శాంతి తదితరులు పాల్గొన్నారు.




## మండల రజకవృత్తిదారుల సంఘం

# అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక

అధ్యక్షులు గా పైతర్ ఓదెలు, ప్రధాన కార్యదర్శి గా కొండపర్తి సందీప్

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మందమర్రి మండల కమిటీ పాల చెట్టు ఏరియా అంగడి వద్ద నిర్వహించారు మందమర్రి మండల జనరల్ బాడీ సమావేశం గంగరాజుల రామచంద్రం అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మంచిర్యాల జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు సమక్షంలో నూతన మండల కమిటీని నూతనంగా ఎంపిక చేసారు మండల అధ్యక్షులు గా పైతర ఓదేలు, ప్రధాన కార్యదర్శి కొండపర్తి సందీప్, తాటికొండ రమేష్ ఉపాధ్యక్షులు, దురిశెట్టి రాములు గౌరవ అధ్యక్షులు గా మరో ఐదుగురు కమిటీ సభ్యులతో మందమర్రి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మందమర్రి పట్టణ అధ్యక్షులు గంగరాజుల రామచంద్రం, కళావతి పట్టణ మహిళా అధ్యక్షురాలు, పట్టణ ప్రధాన కార్యదర్శి రావుల రాములు, మమిడిరమేష్, పెనుగొండ సమ్మయ్య, రెడ్డి రాజుల శంకర్, సెలవద్రి గుడికందుల సమ్మయ్య.పైతర శ్రీనివాస్ .తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బీసీ రాజకీయాల్లోకి రావాలి

## బీసీ నేత ధనుంజయ నాయుడు ఆకాంక్ష



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 13 హైదరాబాద్ చైతన్యవంతమైన ప్రతి బీసీ రాజకీయాల్లోకి రావాలని తద్వారా నీతివ్రతమైన పరిపాలన ప్రజలకు అందించవచ్చని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆకాంక్షించారు.శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.దేశానికి స్వాతంత్రం వచ్చిన ఈ ఎనిమిది దశాబ్దాల కాలంలో బీసీలు ఎవరు కీలకమైన పదవులు పొందలేకపోవడం వల్ల రాజకీయాల పట్ల అనాసక్తి ఉండడం వల్ల ఏది జరిగినా నాకెందుకులే అనే నేను లిర్లిప్త భావన కలిగి ఉండడం వల్ల బీసీలు మూడు తరాలుగా నష్టపోతునే ఉన్నారని ఇప్పటికైనా బీసీ లు మేల్కొనకపోతే నాలుగో తరం కూడా నష్టపోయే ప్రమాదం పొంచి ఉన్నదని అలా జరగడానికి వీలు లేదని ఆయన అన్నారు బీసీ ఉద్యమాన్ని నెత్తిన పెట్టుకొని బీసీలను ఉద్ధరిస్తున్నట్లుగా ఫోజులు పెట్టి బీసీల అంతా తన జేబు లోనే ఉన్నారని నమ్మబలికి అక్రమంగా కోట్లాది రూపాయల ఆర్జనచేసి పదవులు పొందిన వారు తరచూ పార్టీలు వారేవారు తమ కుటుంబ అభివృద్ధి కొరకు అడ్డదారులు దొడ్డుదారులు తొక్కే వారి వల్ల బీసీ సమాజం ఎంతో నష్టపోయిందని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.దేశ స్వాతంత్రం కోసం జాతీ మొత్తం ఏకమైనట్టు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనులు ఉద్యమ బాట పట్టినట్టు బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ రావాలంటే బీసీ జనులందరు ప్రభంజనములా ముందుకు రావాలని, ఐకమత్యమే బలం అన్న నానూడిని మరోసారి నిజం చేయాలని ఆయన కోరారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారి కిరణ్ ఉన్నారు.




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 13 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్ ముందట ధర్నా నిర్వహించారు వెంటనే పొలంపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ పై సస్పెండ్ చేయాలని మరియు అరెస్టు చేయాలని మరణించిన కొండి లక్ష్మికి, బాధిత కుటుంబానికి , భరోసా కల్పించాలని దళిత సంఘాలు గ్రామ పెద్దలు ప్రజలు ఆందోళన చేపడితే స్పందించిన చేగుంట ఎమ్మార్వో శ్రీకాంత్, బాధిత కుటుంబానికి ఒక 1ఎకరా, భూమిని ఆ కుటుంబానికి ఇస్తామని తూప్రాన్ ఆర్డీవో తో మాట్లాడి బాధిత కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగింది, చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి గ్రామపంచాయతీ సెక్రెటరీ పై తగిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది, మానవ దృక్పథంతో ఎమ్మార్వో ఆర్డీవో, లక్ష్మి, అంత్యక్రియలకు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు విలేకరుల సమావేశంలో డిమాండ్స్ అన్ని నెరవేరుస్తామని వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు స్టేట్ జనరల్ సెక్రటరీ శ్యామల అశోక్ మాల మానాడు స్టేట్ కార్యవర్గ సభ్యులు కొండి స్వామి, దళిత సంఘాల నాయకులు మాజీ సర్పంచ్ కొండి మల్లేష్, రుద్రారం సర్పంచ్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సాయిలు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఎగ్గడి శేఖర్, జిల్లా నాయకులు ఎక్కడి బాబు, గ్రామ పెద్దలు కర్రెస్వామి, యాట నరేష్, రాపాట్ల శేఖర్ గౌడ్, కర్రే రాజు, కొండి లక్ష్మణ్, కొండి రాజు, కొండి రవి, యాట చంద్రం, గ్రామంలోని యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది ధర్నా కార్యక్రమంలో.

# దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు




(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ల మంజూరు... గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్ కు తొలివిడతలో ఇల్లు మంజూరు చేయాలని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కిచ్చెన్నను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందిన లక్ష్మారెడ్డి... దివ్యాంగుడు మల్లేష్ యాదవ్ దగ్గరకు వచ్చి ఇల్లు మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. అర్హత కలిగిన మల్లేష్ ఆర్థిక, స్థితిగతులను విచారించి రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, సరితమల్లేష్ కుటుంబసభ్యులు కేఎల్ఆర్ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, ఉచిత బస్సుప్రయాణం సహా ప్రభుత్వ సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియగా అందిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

## డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల

# ద్వారా భర్తీ చేయనున్నారు




మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 13:డిగ్రీలో మిగిలిపోయిన సీట్లను స్పాట్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఉన్నత విద్యా మండలి దోస్త్ ద్వారా షెడ్యూలు విడుదల చేసిందని కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ నడికట్ల సాందీప్ , అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ. లక్ష్మణ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బి. ఎ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ సీట్లు ఖాళీగా ఉన్నాయని కోర్స్ వారిగా మరియు క్యాటగిరి వైజ్ గా దోస్త్ స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ ప్రకారం తేదీ:15/09/25 మరియు 16/09/25 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యా ర్థులు తమ నిజ ధ్రువపత్రాలు, జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని సూచించారు. పదోతరగతి, ఇంటర్ మార్కుల మెమో, టీసీ, 4వ తరగతి నుంచి ఇంటర్ వరకు బోనఫైడ్స్, కులం, ఆదాయ ధ్రువపత్రాలు, రెసిడెన్స్ సర్టిఫికెట్, వొకేషనల్ విద్యార్థులైతే బ్రిడ్జి కోర్సు సర్టిఫికెట్, దోస్త్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 425 అవసరమవుతాయని చెప్పారు. స్పాట్ అడ్మిషన్ పొందినవారికి ఫీజు రీయింబర్స్మెంట్ సౌకర్యం ఉండదని స్పష్టంచేశారు.



# యూరియా గోదాం ను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

జగిత్యాల జిల్లాగొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి ప్యాక్స్ కు అనుబందంగా మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోదాంను గొల్లపెల్లి ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ శనివారం రోజు ప్రారంభించారు.మల్లన్న పేట గ్రామంలో ప్యాక్స్ కార్యాలయం ఏర్పాటు చేయడం వలన చుట్టూ ప్రక్కల గ్రామల రైతులకు లబ్ధి చేకూరుతుందని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి ఇటీవల వినతి పత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగా మొదటగా మల్లన్నపేట గ్రామానికి ఎరువుల గోదాం ను మంజూరు చేయగా,స్థానిక నాయకులతో కలిసి శనివారం రోజు భీమా సంతోష్ ప్రారంభించారు.దీంతో గోదాం ఏర్పాటు కు కృషి చేసిన మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ కి,ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్,గ్రామ రైతుల కృతజ్ఞతలు తెలియజేసారు

# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్







మన సాక్షి గొంతుక.కల్వకుర్తి నియోజకవర్గంలోని పరిధిలోని ఆమనగల్, తలకొండపల్లి, మాడుగుల, కడ్తల్ మండలాల జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ క్యాంప్ ద్వారా నాలుగు మండలాల 110 మంది మీడియా మిత్రులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్ష, క్రియాటినిన్, బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, %ఎపా1ఎ% మొదలైన డయాగ్నొస్టిక్ టెస్టులు ఉచితంగా అందించబడ్డాయి. అలాగే, ఆరోగ్య సమస్యలపై నిపుణుల సలహాలు, సూచనలు, ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయబడింది.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ “జర్నలిస్టులు సమాజానికి మేల్కొలిపే దిశలో ముందువరుసలో నిలుస్తారు. వారి కృషి వల్ల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం తగ్గుతుంది. వారిని, వారి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఈ క్యాంప్ ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం. 14 తారీఖు కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల మీడియా మిత్రుల కోసం కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఈ క్యాంప్ జరుగుతుంది. అందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలి” అన్నారు.రిపోర్టర్స్ మాట్లాడుతూ “మా వృత్తి కారణంగా తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేము. మా కుటుంబ సభ్యులకు కూడా ఈ అవకాశం కల్పించడం సంతోషకరం. ఇలాంటి ఉచిత క్యాంప్ మనకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ధన్యవాదాలు” అని పేర్కొన్నారు.క్యాంప్‌లో వివిధ మండలాల జర్నలిస్టులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేంద్ర గౌడ్, మల్లేష్ నాయక్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# అక్కిర యాదయ్య కుటుంబానికి ... 5 లక్షల ఆర్థిక సహాయం



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన అక్కిర యాదయ్య గుండెపోటుతో అకాల మరణం చెందడంతో బిజెపి పార్టీకీ తీరని లోటు అంటూ... పార్టీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేస్తూ మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేష్ ఆధ్వర్యంలో.. పార్టీలో ఉన్నటువంటి నాయకులకు యాదన్న మరణం పార్టీకి తీరని లోటు మండల నాయకులతో పాటు గ్రామస్థాయి కార్యకర్తల సహకారంతో.. ప్రతి ఒక్కరితో మాట్లాడి.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు.. 5 లక్షల రూపాయల్ని సహాయంగా కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు బసవ పాపాయిగౌడ్ జిల్లా మాజీఅధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్రనాయకులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు టి. యాదేశ్ జిల్లా కార్యదర్శి ఆయిలా యాదయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ న్యాయవాది అశోక్ తుమ్మలూరు మాజీ ఎంపిటిసి మద్ది రాంరెడ్డి మరియు రామచంద్ర రెడ్డి మండల మాజీ సర్పంచులు. శ్రీరాములు యాదవ్, బి. శంకర్, కాసుల సురేష్, శ్రీనివాస్, మరియు బీజేవైఎం నాయకులు బి.రఘుగౌడ్ ఆకుల ప్రకాష్ ఎం శివకుమార్ ఎర్ర పాండు మరియు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లండి



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి లో.. కెసిఆర్ రిసార్ట్ లో డాక్టర్ తీగల అనిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను అంతా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, తో పాటు.. గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# ఉప్పల్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా నాగరాజు గౌడ్, కొండకింది సురేందర్ రెడ్డి

మేడిపల్లి / మన సాక్షి గొంతుక ఉప్పల్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజుగౌడ్ కొండకింది సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రహదారుల ప్రమాద నివారణలో డ్రైవింగ్ స్కూల్ యజమానుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో సగటున 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని దానికి కారణం మానవ తప్పిదమేమని, ఆల్కహాల్ సేవించడం నిద్రలేమి సరైన రోడ్డు భద్రతా నియమాలు లోపించడం వల్ల 80% అవగాహన లోపం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.రోడ్డు జాతీయ భద్రత, జీరో యాక్సిడెంట్ పాలసీ,యాక్సిడెంట్ లేని రాష్ట్రంగా ప్రతి డ్రైవింగ్ స్కూల్ యజమానులు చొరవ తీసుకోవాలని వాహన చోదకులు హెల్మెట్ సీట్ బెల్ట్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని డ్రైవింగ్ స్కూల్ యాజమానులకు తగు సూచనలు తెలియజేశారు. గౌరవ అధ్యక్షులుగా రాజి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దండి శేఖర్, నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులుగా కప్పల రాజు గౌడ్, సాయి సంయుక్త కార్యదర్శిగా కడారి సంతోష్, ట్రెజరర్ ఉపేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నీలం శ్రీకాంత్, షబ్బీర్, ముంజల సంతోష్, ముంజల హరీష్, రాఘవేంద్ర, రాజు యాదవ్, రమణారెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి అధ్యక్ష కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇనగాల...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 13 హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం ఎర్రగడ్డ, యూసుఫ్ గూడా డివిజన్ లలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న డివిజన్ కో-ఆర్డినేటర్ వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అనంతరంఎర్రగడ్డ డివిజన్ భరత్ నగర్ ఎక్స్ రోడ్డులోని 11 పనులకు గాను 294.2 లక్షల రూపాయల వ్యయంతో భరత్ నగర్ ఎక్స్ రోడ్డు, నేతాజీ నగర్, సుల్తాన్ నగర్, ప్రేమ్ నగర్, శంకర్ లాల్ నగర్, రాజీవ్ నగర్ లలో సీసీ రోడ్లకు మరియు యూసుఫ్ గూడా డివిజన్ లోని నవోదయ కాలనిలో 7 పనులకు గాను 178.35 లక్షల రూపాయల వ్యయంతో నవోదయ కాలని, మారుతి నగర్, కమలాపురి కాలని, ఇంజనీర్స్ కాలని సీసీ రోడ్లకు మరియు యూసుఫ్ గూడా డివిజన్ లోని లేబర్ అడ్డా రోడ్డు లో 14 పనులకు గాను 377.35 లక్షల రూపాయల వ్యయంతో ఎల్ ఎన్ నగర్, యూసుఫ్ గూడా బస్తీ, శ్రీ కృష్ణ నగర్, హైలం కాలని సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం పబ్లిక్ మీటింగ్ లో పాల్గొన్నారు. అనంతరం ఉప ఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ఓటర్ల జాబితాను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి గద్వాల్, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తాహెర్ బిన్ అహ్మెద్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ అహ్దాన్ అజహరుద్దీన్ జి.ఎన్. రెడ్డి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# సిఐ బి.సురేష్ బాబు ,ఎస్ఐ చిరంజీవి,రామచంద్రం గౌడ్ లకు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 13: జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సురేష్ బాబు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి రెండవ ఎస్ ఐ రామచంద్రం గౌడ్ లకు సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంతోపాటు కోరుట్ల మండలం కోరుట్ల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంలో పోలీస్ అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలు కూడా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు అనేక సలహాలు సూచనలు ఇచ్చి ఎన్నడు లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన మహోత్సవం నిర్వహించుకునేలా చేశారన్నారు.మూడు రోజుల పాటు జరిగిన నిమజ్జనం వేడుకల్లో నిద్ర ఆహారాలు లేకుండా విధులు నిర్వహించినందుకు గాను ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ మంటపాల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళి అంబేద్కర్ సంఘ నాయకులు గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల వేణుగోపాల్, కండ్లే మైఖేల్ తదితరులు ఉన్నారు

## మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు



మన సాక్షి గొంతుక మెట్పల్లి సెప్టెంబర్ 13 : మెట్పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ రెడ్డి వినాయక చవితి రోజున గణేష్ విగ్రహం తరలిస్తుండగా ప్రమాదవశాత్తు పెద్దపూర్ ఎస్ఆర్ఎస్పీ కెనాల్లో పడిపోగ పదమూడు రోజుల తర్వాత మృతదేహం లభించి కన్నీరుమున్నీరుగా దహన సంస్కరాలు చేసి తీవ్ర దిగ్భ్రాంతిలో వున్న కుటుంబాన్ని ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మరియు జిల్లా నాయకులు పరామర్శించారు.శనివారం పెద్దపూర్ లోని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో డాక్టర్ పేట భాస్కర్, రైతు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మున్నురుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, టిఎవైఎస్ కోరుట్ల అధ్యక్షుడు శనిగారపు రాజేష్ లు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా శ్రీకర్ రెడ్డి చిత్రపటానికి పూలతో ఘన నివాళులు అర్పించారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారి.





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ లో గల ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహం నాగులవంచలో తల్లిదండ్రుల సమావేశము మరియు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని మీ పిల్లల భవిష్యత్తు కొరకు తోడ్పడాలని,పిల్లలకు స్లిప్పర్లు, షూస్,నోట్ బుక్స్,దుస్తులు, బ్లాంకెట్స్,కార్పెట్స్ అందించినట్లు ఆయన తెలిపారు.గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం విజయం సాధించినట్లు ఆయన తల్లిదండ్రులకు వివరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుమాధవ్ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని ఆయన వివరించారు .మంచి అలవాట్లు,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు,వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్,బి సుజా,విద్యార్థుల తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహేందర్,కార్తీక్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య పట్టణాన్ని సందర్శించిన జువ్వాడి నర్సింగరావు



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 13:కోరుట్ల పట్టణ శివారులో గల అయోధ్య పట్నంను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ నివాసముంటున్న వడ్డెర జాతి కులానికి చెందిన వారు మాట్లాడుతూ తమ కాలనీలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం ఉంది కానీ అక్కడికి వెళ్లడానికి రహదారి లేదని జువ్వాడి నర్సింగరావు కు విన్నవించారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగ రావు మీకు దగ్గరలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాన్ని దహన సంస్కారాలు నిమిత్తం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ , కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ , పుప్పాల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయోధ్య పట్నానికి చెందిన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి చిల్లా వద్ద ఉర్సు ఉత్సవాలను యాకుబ్ షా వలి కమిటీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనగామ పట్టణంతోపాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఊరేగింపుతో సందల్ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.నిర్వాహకులు మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ దర్గా వద్ద భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయి కాబట్టే ఈ యొక్క దర్గాకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఇక్కడ కులమతాలు బేధం లేకుండా భక్తులు దర్శించుకుంటారని జనగామ జిల్లా నుండే కాకుండా పక్క జిల్లాల నుండి కూడా కులమతాలకు అతీతంగా భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారని ప్రతిసారి ఇట్టి ఉర్సు ఉత్సవాలు మత సామరస్యం వెల్లివిరిసేలా జరుగుతాయని వారు తెలిపారు.దాదాపు 1000 మందికి పైగా భక్తులు ఈసారి ఉత్సవాల్లో పాల్గొన్నారని వారు తెలిపారు.

# 500 కోట్ల విలువైన ఇంటర్మీడియట్ భూముల విముక్తి

### శంషాబాద్‌లో హైడ్రా కమిషనర్ ఆదేశాలపై అక్రమ నిర్మాణాల కూల్చివేత





మన సాక్షి గొంతుక.శంషాబాద్: హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతంరాయ్ ప్రాంతంలో 12 ఎకరాల విలువైన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ భూములు విముక్తి పొందాయి. 2011లో అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్ 17లో ఇంటర్మీడియట్ బోర్డుకు కేటాయించిన ఈ భూమిపై నేటివరకు ఎలాంటి నిర్మాణాలు జరగకపోవడంతో, అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపట్టి ఆక్రమణకు పాల్పడింది.ప్రభుత్వ భూములపై కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించిన హైడ్రా అధికారులు, శంషాబాద్ రెవెన్యూ రికార్డులను పరిశీలించగా అనేక చోట్ల ఆక్రమణలు బయటపడ్డాయి. అందులో భాగంగా సాతంరాయ్ సర్వే నం.17లో 12 ఎకరాల భూమి కబ్జా గురైనట్లు గుర్తించిన కమిషనర్ రంగనాథ్, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేశారు.శంషాబాద్ ఆర్జీఐ, స్థానిక పోలీసులు, అదనపు బలగాల సమక్షంలో జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేసి భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిరుమలేష్ గౌడ్ హెచ్చరిస్తూ ం "ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వదిలేది లేదు. స్వాధీనం అయ్యేవరకు కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.



## రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ ని మరింత బలోపేతం చేయాలి

మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ ని మరింత బలోపేతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.బీజేపీ పార్టీ లింగాలఘనపురం మండల పార్టీ అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక దీప్తి ఫంక్షన్ హాల్లో సేవా పక్షం మండల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ హాజరై మాట్లాడారు.సెప్టెంబర్ 17 న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జరిగే సేవ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామాలలో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ని మరింత బలోపేతం చేసి జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ,సర్పంచ్, వార్డు మెంబర్ ల గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచిచడం జరిగింది.ఈ కార్యక్రమనికి అతిధిలుగా జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి,సేవా పక్షం ఇంచార్జ్ రమేష్,జిల్లా కార్యదర్శి చౌదర్పల్లి సతీష్,బీజేవైఎం నాయకులు విజయ్,బాల్నే శ్రీనివాస్,రాంకోటి,రవిరాజా, మండల ప్రధాన కార్యదర్శి కొమ్మురాజుల సందీప్,ఎదునూరు నాగరాజు,యూవ మోర్చా అధ్యక్షులు సందీప్, మధుసూదన్,కార్తీక్, మచ్చగిరి,విజయ్, ఆంజనేయులు,సాగర్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## రేణు అగర్వాల్ హత్య కేసులో నిందితుల అరెస్ట్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 13 హైదరాబాద్ కూకట్ పల్లిలో సంచలనం సృష్టించిన రేణు అగర్వాల్ హత్య కేసును పోలీసులు చేదించారు. ఈ కేసులో నిందితులు రోషన్ హర్షణను ఝార?ండ్ లో అదుపులోకి తీసుకున్నారు.ఆధారాలు టెక్నికల్ సాక్షాల ఆధారంగా ప్రత్యేక బృందం నిందితుల జాడను వెంబడించి మరీ పట్టుకుంది. ప్రస్తుతం ఇద్దరు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సిపి తెలిపారు. మొదట హత్య జరిగిన ప్రదేశం నుండి హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ కి వెళ్ళిన నిందితులు అక్కడి నుండి సికింద్రాబాద్ చేరుకున్నారు అనంతరం సికింద్రాబాద్ స్టేషన్ నుండి రాంచికి వెళ్దామని అనుకున్న నిందితులు అక్కడ ఉన్న పోలీసుల కదలికను చూసి భయపడి క్యాబ్ బుక్ చేసి రాంచికి వెళ్లినట్లు సిపి వెల్లడించారు..ఇద్దరు నిందితులకు సహకరించిన రాజు వర్మ పరారీ లో ఉన్నట్టు సిపి అవినాష్ మహంతి తెలిపారు. వీరిని జార?ండ్ లోని రాంచి వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు మహిళను కట్టేసి గొంతు కోసి హత్య చేసి బంగారు నగలు నగదు రూపాయలు ఖరీదైన గడియారాలు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు సిపి తెలిపారు.16 ఖరీదైన గడియారాలు మొబైల్ ఫోన్లు హౌస్ కీలు నిందితులనుండి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.



## బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం


మన సాక్షి గొంతుక.శంషాబాద్ : ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో "బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025" పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు శనివారం ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్‌గా ఇది గుర్తింపు పొందింది.రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించాయి. భారత్, మధ్యప్రాచ్య దేశాలు, పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారని నిర్వాహకులు తెలిపారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపార నాయకులు, పరిశ్రమలతో మమేకమయ్యే వేదికగా ఈ ఎక్స్‌పో నిలుస్తుందని చెప్పారు.ప్రధాన అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంఎస్ఎంఈల భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్రపై ఫైర్‌సైడ్ చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూహెూ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేంద్రన్ దండపాని, జెట్‌సెట్‌గో ఏవియేషన్ సీఈఓ కనికా తెక్రివాల్, లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత రాజీవ్ తల్రేజా తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు.బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ %-% "ఇది కేవలం ఎక్స్‌పో మాత్రమే కాదు, కొత్త ఆలోచనలకు రెక్కలిచ్చే ఎకోసిస్టం. సహకారాలు, వ్యాపార అవకాశాలకు ఇది వేదిక" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చాప్టర్ కాంటెస్టులు, వ్యక్తిగత పోటీలు, 121 కాన్‌క్లేవ్, స్టాండ్‌అప్ కామెడీ, సంగీత వినోదం వంటి ప్రత్యేక కార్యక్రమాలు సందడిని పంచాయి. చివరి రోజు డీజే పరొమా సంగీతంతో గ్రాండ్ ఫినాలే జరగనుంది. అవార్డులతో పాటు బీఎన్ఐ మూల సిద్ధాంతమైన "గీవర్స్ గెయిన్" ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ ఈవెంట్‌కు శ్రీ ఆదిత్య వాంటేజ్ రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్‌గా, ఓపీపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ %ఱ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి.ప్రపంచవ్యాప్తంగా 76 దేశాల్లో 3.45 లక్షల సభ్యులతో ఉన్న బీఎన్ఐ, గ్లోబల్ నెట్‌వర్కింగ్‌లో అగ్రగామిగా కొనసాగుతోంది. హైదరాబాద్ చాప్టర్ 4,500 సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రీజియన్‌గా గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది.

## రాజీ మార్గమే రాజమార్గం




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కోర్టులో జాతీయ మేగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి మాట్లాడుతూ క్షణిక ఆవేశానికి లోనై తగాదాలు చేసి కోర్టుకు వచ్చి సమయం వృధా చేసుకోవద్దని, ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని, ఆరోగ్యం పాడు చేసుకోవద్దని తెలియజేశారు. ఈ జాతీయ మేఘ లోక్ అదాలత్ పురస్కరించుకొని చిన్నచిన్న తగాదాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని ఇరువు పార్టీలు కూర్చొని మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ మేఘ లోకాదాల్ కార్యక్రమంలో మొత్తం 1112 సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కరించబడినవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రిట లాల్బందు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ యశ్వంత్ సింగ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేష్, లీగల్ హెడ్ కౌన్సిల్స్ కె అరుణ్ కుమార్, టి మహేష్, ఏసిపి కే పి వి రాజు, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, ఆదిభట్ల సిఐ రవికుమార్, మంచాల సిఐ మధు, ఫార్మసిటీ సిఐ సత్యనారాయణ, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యశాల



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)సెప్టెంబర్ 17రోజున భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి అక్టోబర్ 2 గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు పదిహేను రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కట్ట మహేష్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ పదకొండున్నర ఏళ్ల నరేంద్ర మోదీ పాలన ఒక స్వర్ణ యుగమని ప్రధానమంత్రితో సహా ఏఒక్క మంత్రి అవినీతి ఆరోపణలు లేవని పొరుగు దేశాలు సైతం నరేంద్ర మోదీ లాంటి ఆదర్శ పాలన కావాలని కొనియాడుతున్నారని అన్నారు.ఇలాంటి గొప్ప నాయకుని జన్మదిన వేడుకలు 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందులో భాగంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు,చెట్లు నాటడం స్వచ్ఛ భారత్ లో భాగంగా మండలంలోని పాఠశాలలు ఆలయాల్లో పరిసరాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17రోజున తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు విశ్వకర్మ జయంతిని కూడా ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను మండలంలోని ప్రతి ఇంటింటికీ తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేసేలా ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని అన్నారు.ఈసమావేశంలో కార్యక్రమ కన్వీనర్ జక్కుల హరీష్ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సంకటి రవీందర్ రెడ్డి ఐటీ సెల్ నేదర్ సాయి ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య,షేరు అంజన్న, కొత్తూరి బాబు,ఉపాధ్యక్షులు కోట మల్లేష్,వరద రాము, గణంతుల పరశురామ్, కార్యదర్శి కదారి జనార్దన్, మండల నాయకులు శక్తి కేంద్ర ఇంచార్జ్ లు గంగాధర కన్నం, పవన్,శ్రీనివాస్,క్యా స నవీన్, మారుకొండ రాజిరెడ్డి,చేపూరి సురేశ్, సీనియర్ నాయకులు చింతకింది కిషోర్,తడగొండ అంజన్న,కాశెట్టి రాజు,బల్కం కుమారస్వామి,పూసల సునీల్,మహేష్, పాలోజు శ్రీరామ్, మ్యాక భాస్కర్ రెడ్డి, పెద్ది బీరయ్య,పోతుగంటి రాజేశం, గణాంతుల ప్రవీణ్, గానంతల కొమురయ్య,క్యా స సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి దాడి దోపిడీ కేసులో బిగ్ ట్విస్ట్






మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్పల్లి మండలం పరిధిలోని కొత్తపల్లి, హుస్సేన్ పూర్ గ్రామ శివారులో 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం దారి దోపిడీ జరిగి రూ. 40 లక్షలు గుర్తుతెలియని దుండగులు తీసుకొని పారిపోయిన విషయం తెలిసిందే. పోలీసులు ఐదు బృందాలుగా విడిపోయి జడ్చర్లలో అర్ధరాత్రి ఏడుగురు నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ లోని జనతా స్టీల్ షాప్ నుంచి రూ. 40 లక్షలు తీసుకొని రావాలని స్టీల్ వ్యాపారి రాకేష్ అగర్వాల్ మధు సాయిబాబాలకు చెప్పాడు.ఈ విషయాన్ని మధు నగదులు తీసుకొస్తున్న విషయాన్ని తన గ్యాంగ్ కు ముందే చెప్పినాడు. వ్యాపారులను ఫాలో అయినట్టు దుండగులు నటించారు. హుస్సేన్ పూర్ కు రాగానే మధు సాయి బాబా లపై దాడి చేసినట్లు నటించి నగదుతో దుండగులు కారులో పరారయ్యారు. కొత్తపల్లి గ్రామానికి రాగానే అతివేగం కారణంగా కారు బోల్తా పడి రూ. 9 లక్షలు అక్కడే వదిలేసి పరారయ్యారు. కారు డ్రైవర్ పైనే అనుమానం ఉందని వ్యాపారి రాకేష్ పేర్కొన్నారు. విచారణలో మధు నేరాన్ని ఒప్పుకున్నాడు. కాసుల మధు (27), తెల్లాపురం విజయ్ కుమార్ (35), మహమ్మద్ అజర్ (44), సలీన్ హర్షవర్ధన్ (29), ముళ్ళ శామీం (26), బాంద్ర అనుదీప్ (25), చెరుకుల దీపక్ (25) లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, నార్సింగి ఏసిపి వెంకటరమణ గౌడ్, సిఐ శ్రీనివాస్ గౌడ్, పోలీసు సిబ్బందిలను కమిషనర్ అభినందించారు.



## గురుపూజోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయులు,
# కరస్పాండెంట్‌లకు సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/మహమ్మదాబాద్, సెప్టెంబర్ 13 :మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎఎస్ఎన్ గార్డెన్ లోగురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలో సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు, కరస్పాండెంట్‌లను గుర్తించి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ చేతుల మీదుగా సన్మానించారు.మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల ఎక్స్ రోడ్ వద్ద ఉన్న పల్లవి స్కూల్ కి చెందిన ఉపాధ్యాయుడు పి. సురేష్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై శాలువా, అవార్డుతో సన్మానం పొందారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆకృతి స్కూల్ కు చెందిన కరస్పాండెంట్ రాఘవేందర్ ఉత్తమ కరస్పాండెంట్ అవార్డుకు ఎంపికై ఘనంగా సత్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా పల్లవి స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి లత, ఉపాధ్యాయ బృందం సురేష్ కు అభినందనలు తెలియజేశారు. విద్యా రంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులు, నిర్వాహకులను గుర్తించి సత్కరించడం స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించిన
# హెచ్ఆర్సి నరాల వెంకటేష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాలమండ పరిధిలోని నోముల గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బిసి రెసిడెన్షియల్ కాలేజ్ ని శనివారం హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్, ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరాల వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రక్షణ లేకుండా ఉన్న ప్రహరి గోడ, డోర్లు లేకపోవడం, విద్యార్థుల సామాన్లకు జాగ్రత్త లేకుండా ఉందని అన్నారు. మరుగుదొడ్లలో వాటర్ ట్యాప్ లో వాటర్ లేక పలు అవస్థలు పడుతున్నారని అన్నారు. హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉండడం, తరగతు గదులలో శుభ్రంగా లేకపోవడం, వంట గదులు అంతంతా మాత్రమే ఉండడం, పలు సమస్యలపై ప్రిన్సిపాల్ ను అడగగా ఎనిమిది నెలల నుండి రెంటు కూడా కట్టలేని పరిస్థితి ఉందని, మేము చేసే ప్రయత్నం చేస్తున్నామని, మా సొంత ఖర్చులతో చేస్తున్నామని వివరణ ఇచ్చారు. ఈ విషయంపై ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్తామని హుమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ, టీచర్స్ ప్రవీణ్, భరత్, అనిత, సంగీత, తదితరులు పాల్గొన్నారు.



## పాత స్కూల్స్ భవనంలో కోటి
# విలువైన డ్రగ్స్ పట్టివేత...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 13 హైదరాబాద్ బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కోటి విలువైన డ్రగ్స్ పట్టుకొని ముఠాను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈగల్ స్పెషల్ టీం ఆధ్వర్యంలో జరిగిన మెరుపు దాడుల్లో మత్తుమందు రవాణా చేస్తున్న ముఠాతో పాటు దాదాపుగా కోటి విలువైన మత్తుమందును అక్రమార్గంగా తరలిస్తుండగా పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. ఈ తరంగామంతా స్కూల్ పేరున ఉన్న పాత భవనంలో జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.ఇంత పెద్ద ఎత్తున రియాక్టర్లు పెట్టి మత్తుమందు తయారు చేస్తున్నట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి తదుపరి విచారణ కోసం కోర్టు అనుమతి తీసుకోనున్నట్లు ఈగల్ స్పెషల్ టీం అధికారులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీమ డాక్టర్ శ్రీనివాస్




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలు 250 గజాల ప్లాటు ఉద్యమకారులకు పింఛను ఉద్యమకారులకు గుర్తింపు కార్డు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణలో ఉన్న 584 మండలాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం( టి యు ఎఫ్ )రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టారు. బస్సు యాత్ర ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డబ్బికర్ శ్రీనివాస్ , జనిగే విష్ణు వర్ధన్, జానకి రెడ్డి,శ్యామల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదగిరి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపెల్లి వీరేష్ కుమార్, ఉద్యమకారులు బుట్టి మహేందర్ , మాచర్ల శంకర్, జి వెంకటేష్ , సి హెచ్ శంకర్,వి రవి, కిషన్, జంగయ్య, యాదగిరి, శంకర్, పాండు తదితర ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# హై స్కూల్ విద్యార్థులకు డి.టి వాక్సిన్ వేసిన ఆరోగ్య సిబ్బంది..



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో గల షైన్ హై స్కూల్ లో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది డి.టి.వాక్సిన్ వేశారు.ఈ వాక్సిన్ ని పదవ మరియు ఐదవ తరగతి విద్యార్థులకు వేశారు.ఈ వాక్సిన్ వల్ల కొరింత దగ్గు,ధనుర్వాతం వంటి రోగాలను అరికట్టవచ్చని సిబ్బంది అన్నారు.ఈస%శీ%దర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత,అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యమకారుల హామీల
# అమలు చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్ మెట్టు:రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమకారుల యాత్ర శనివారం అబ్దుల్లాపూర్ మేట్‌కు చేరుకుంది. రాష్ట్రంలో మొత్తం 584 మండలాల పరిధిలో నిర్వహిస్తున్న ఈ యాత్రలో భాగంగా అబ్దుల్లాపూర్ మేట్ (విజయవాడ జాతీయ రహదారి) వద్ద ఘన స్వాగతం పలికారు. డాక్టర్ సీమ శ్రీనివాస్ నేతృత్వంలో సాగుతున్న ఈ యాత్రలో, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఐక్యవేదిక సభ్యులు యాత్రలో పాల్గొని ఐక్యతకు అన్ని సంఘీభావంగా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గురుజని వెంకటేశం గౌడ్ ,గుండె రవీందర్, గుండ్ల జంగం గౌడ్, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఎంతో ఆనందంగా నిర్వహించిన గాజుల వేడుక

మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖనికార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి పండుగ వాతావరణంలో భాగస్వామ్యమై, గాజులు తొడగడం ద్వారా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఐక్యత, సాంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతను అభినందించిన మనాలి ఠాకూర్ , మహిళల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అలాగే గంగానగర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు వివరించి, మరింత బలంగా వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మనాలి ఠాకూర్ ఘనంగా సన్మానించి, తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## చలో ప్రజా భవన్ విజయవంతం చేసిన కాంట్రాక్టు కార్మికులకు విప్లవ జేజేలు




మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలిసమస్యల పరిష్కారానికి మంత్రుల ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలిసింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా అనేక నిర్బంధాలను దాటుకొని చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంట్రాక్టు కార్మికులందరికీ జాయింట్ యాక్షన్ కమిటీ విప్లవ జేజేలు తెలియజేస్తుంది.ఈ సందర్భంగా రామగుండం రీజియన్ గోదావరిఖనిలో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వేల్పుల కుమారస్వామి (సీఐ టి యు), తోకల రమేష్ (టి యు సీ.ఐ), మద్దెల శ్రీనివాస్ (టి.సికే.స్), ఈసంపల్లి రాజేందర్ (టి యు సి ఐ) మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు శ్రమతోనే లాభాలు వస్తున్నాయని, వారికి 20 వేల లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కనీస వేతన జీఒల విడుదలలో కూడా జాప్యం జరుగుతున్నదని ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలు పెరగడం లేదని వారు తెలియజేశారు. ఇతర ప్రభుత్వ పరిశ్రమంలో చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కూడా జీవో కు అదనంగా వేతనాలను చెల్లించాలని దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి కూడా భారం పడదని వారు తెలియజేశారు. సింగరేణి సాధిస్తున్న లాభాలను కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగానే 20 వేలు లాభాల వాటా చెల్లించాలని వారు కోరారు. గతంలో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చినటువంటి సెలవులు ఈఎస్ఐ, క్యాటగిరి ఆధారంగా వేతనాలు తదితర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తెలియజేశారు. మంత్రులు, సి %డ% ఎండి గార్లు కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించిన హామీలు ఇచ్చినందుకు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇచ్చిన హామీలను అమలు చేయని , పక్షంలో హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు




## గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీ వైజ్ వర్కర్స్ సమ్మె




మన సాక్షి గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13మహమ్మదాబాద్ ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని గిరిజన హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో డైలీ వైజ్ వర్కర్స్ రెండవ రోజు సమ్మె చేపట్టారు. రోజుకు 14 గంటలు పనిచేస్తున్నా సరైన వేతనం అందడం లేదని, జీతాలు తగ్గించారని వారు ఆరోపించారు. పాత పద్ధతిలో జీతాలు, శాశ్వతీకరణ, టైం స్కేల్, ప్రతినెలా వేతనం, ఉద్యోగంలో మరణిస్తే కుటుంబ సభ్యునికి ఉద్యోగం, రిటైర్మెంట్ సమయంలో 10 లక్షల రూపాయలు, పిఎఫ్ కట్టింగ్, సెలవు సమయంలో వేతనం, వారానికి ఒక రోజు సెలవు, ప్రమాద బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. "మాకూ కుటుంబాలు ఉన్నాయి, ఇలా ఎలా బ్రతకాలి? అని వర్కర్స్ ప్రశ్నించారు.

## మహావీరయోధుడు "సోయబ్ ఉల్లాఖాన్" కి ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 13 ( మన సాక్షి గొంతుక) తిరుమలాయపాలెం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో బీజేపీ నేతలు మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ కి ఘనంగా నివాళులు అర్పించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఇమ్రోజ్ పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం నూరిపోసిన మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ జన్మస్థలమైన సుబ్లేడు గ్రామంలోని ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. సెప్టెంబర్ 17న కేంద్రం అధికారికంగా నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా వీరయోధుల



స్మారక స్తూపాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా ఈ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ.వాసుదేవరావు, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్ బిజెపి నాయకులు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు రవి రాథోడ్ వీరు గౌడ్ హట్యా నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు నకిరికంటి భద్రం మేగడ గోపి ఇందూరి మహేష్ ఉపేందర్ రెడ్డి నల్లగట్టు ప్రవీణ్ షరీఫుద్దీన్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . జిల్లా కన్వీనర్ నున్నా రవికుమార్ (పాలేరు బీజేపీ మాజీ అసెంబ్లీ అభ్యర్థి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సుబ్లేడు గ్రామ ప్రజలు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్నాళ్ళు ఇ యూరియా గోస

చేగుంట మన సాక్షిగొంతుక స్టాలిన్ నర్సిములు సెప్టెంబర్ 13,మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం రైతు వేదిక వద్ద యూరియా కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకుని అర కిలోమీటర్ మేరా రైల్వే లైన్ క్రాసింగ్ వరకు రైతులు బారులు తీరారు...చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు రాగా చేగుంట మండలం పలు గ్రామాల నుండి వేలమంది రైతులు యూరియా కోసం తరలివచ్చారు...గత రాత్రి 9:00 గంటల నుండి రైతు వేదిక వద్ద రైతులు క్యూ లైన్ లో నిలబడ్డారు..రైతు వేదిక తాళం తీయకముందే వేలాదిమందిగా రైతులు తరలిరావడంతో పోలీసుల సమక్షంలో రైతులను లోపలికి పంపించే ప్రయత్నం చేయగా రైతులు ఒక్కసారిగా రైతు వేదిక లోపలికి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు..రైతుల మధ్య తోపులాట జరగకుండా రైతు వేదికలోకి పోలీసులు ఒక్కొక్కరిని పంపించారు..నెల రోజులుగాయూరియా కోసం అన్నదాతలు ఆర్తనాదాలు అగాచాట్లు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు..నిద్ర, తిండి తిప్పలు మాని యూరియా కోసం తిరుగుతున్న దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు..ఐదు ఎకరాలు వేసిన రైతుకు ఒక్క బస్తా యూరియా ఇస్తే సరిపోదని అగ్రహం వ్యక్తం చేశారు.. ప్రభుత్వ స్పందించి రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు రైతులు..

## అష్రాఫ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం పట్టణం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఎమ్మెల్యే సన్నిహితుడు అశ్రఫ్ ఖాన్ తండ్రిగారు అనారోగ్య కారణాల రీత్యా ఇటీవల పరమపదించిన నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్ సింగ్ రామగుండం లోని బి కాలనీ వారి నివాసానికి వెళ్లి అశ్రాఫ్ గారి



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అండగా ఉంటానని, మనల్ని విడిచి వెళ్లినంత మాత్రాన అధైర్యపడవద్దని మనతో గడిపిన క్షణాలు మనతో పాటు సజీవంగానే ఉంటాయని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్లు ఆయా విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లోని, అబ్దుల్లాపూర్ మెట్, కావాడిపల్లి,చిన్న రావిరాల, ఇనామ్ గూడా, మజీద్ పూర్ గ్రామాల్లో సుమారు 88 లక్షల 50 వేల రూపాయల వ్యయం తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆఫీసు సమీపంలోని పెట్రోల్ బంక్ వినాయకుడి విగ్రహా స్థలాన్ని పరిశీలించారు ఎమ్మెల్యే



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖనిఈ ప్రాంతం మరింత పరిశు భ్రంగా, సక్రమంగా ఉండే విధంగా స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతం చుట్టుపక్కల ఆవరణలో ఉన్న చెత్త, మురికిని తొలగించేందుకు (జెసిబి )సహాయంతో శు భ్రపరిచే పనులను చేపట్టారు.ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, భక్తుల సౌకర్యార్థం మరియు పండుగల శోభ పెంచే దిశగా శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను ఆరా తీశారుఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## బుగ్గరామలింగేశ్వరస్వామిదేవలయాన్నిసందర్శించిన అధికారులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం ఆరుట్లగ్రామపరిధిలోనిబుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయంలో నవంబర్,నెల కార్తీక పౌర్ణమి5వతేదీ నుండిప్రారంభం కానున్న జాతర సందర్భంగాబుగ్గరామలింగేశ్వరస్వామిదేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్ల పరిసరాలను పరిశీలించిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్,వెదిరె హన్మంత్ రెడ్డి మంచాలతహసీల్దార్,వెంకట ప్రసాద్,రావు మంచాలఎంపీడీవోబాలశంకర్ మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు ఎక్కడ ఏలాంటి వసతులు అవసరమో అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ప్రసాదం కౌంటర్ నిర్మాణం కోసంస్థలాన్ని పరిశీలించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే స్థలాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా వ్యవసాయసహకారబ్యాంకుచైర్మన్ వెదిరెహన్మంత్,రెడ్డిమాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో బుగ్గలింగేశ్వరస్వామిదేవాలయం వద్ద భక్తుల వసతుల ఏర్పాటు చేసే పనులప్రారంభోత్సవానికిఎమ్మెల్యేమల్,రెడ్డిరంగారెడ్డిని ఆహ్వానిస్తాం అన్నారు.బుగ్గరామలింగేశ్వరస్వామిజాతరకు లక్షలాదిమందిభక్తులు దర్శనంచేసుకోవడానికి వస్తారని అన్నారు. మరోదక్షిణకాశీగాపేరుఉన్నబుగ్గరామలింగేశ్వరస్వామినిదర్శించుకుంటేకోరినకోరికలుతీరుతాయనిభక్తులునమ్మకంతోవస్తారుఅన్నారుజాతరకువచే భక్తులకుఎలాంటిఇబ్బందులుతలెత్తకుండాచూసుకోవాలనిఅధికారులకుచెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలశంకర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండాఅన్నివిధాలుగాఏర్పాట్లుచేస్తాం అనిఅన్నారు ఈకార్యక్రమంలోమంచాల మండలం ఈఓఆర్డి,ఉమారాణి బుగ్గరామలింగేశ్వరస్వామిదేవాలయకమిటీ సభ్యులు వెదిరెరమణరెడ్డి, అనంగళ్ల యాదయ్య,దాసరమోరమేష్,ఎన్నుధులసురేష్,మానిపాటివెంకటేష్,గ్రామ పంచా యతీ కరోబార్,సాతిరి శంకరయ్యతదితరులుపాల్గొన్నారు.

## ప్రమాదరహిత సింగరేణి దిశగా అడుగులు వేయాలి




మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని.సింగరేణి రెస్క్యూ సభ్యుల పనితీరు, పట్టు దల. క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన బెష్ గా ఉందని, ఇదేతరహా సంస్థను ప్రమాద రహిత సింగరేణి దిశగా అడుగులు వేయాలని, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిజిఎంఎస్) ఉమేశ్ ఎం సావర్కర్ అన్నారు. రెండు రోజుల పాటు రామగుండం రీజియన్ లోని స్తానిక రెస్క్యూ స్టేషన్ లో, సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) అధ్యక్షతన గురువారం రాత్రి జరిగిన, సింగరేణి 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. గనుల్లో ఉత్పన్నమవుతున్న ప్రమాదాల పై అధ్యయనం చేసి, ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, వాటి నివారణకు ప్రత్యేకంగా దృష్టిని సారించి పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని డీజీఎం ఎస్ సూచించారు. ఇక పోతే సింగరేణి రెస్క్యూ సభ్యులకు, అంతర్జాతీయ ప్రమాణాలకుదీటుగా, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాని కి అనుగుణంగా, అధునాతన పరికరాలతో శిక్షణ ఇవ్వాలని సూచించారు. సింగరేణి డైరె క్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రెస్క్యూ లో సమూలమార్పులు తెచ్చి, సభ్యులకు పటిష్టమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక ఈ సారి పోటీల్లో రెండు మహిళా ఉద్యోగుల జట్లు కూడా పాల్గొన్నాయని తెలిపారు. ఇక ఓవరాల్ చాపియన్ గా నిలిచిన రామగుండం. 2,3, ఏ.ఎల్.పి జట్టు కు, రెండవ స్థానంలో నిలిచిన భూపాలపల్లి జట్టు, మూడవ స్థానంలో నిలిచిన శ్రీరాంపూర్ జట్టుకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఇక అట్టహాసంగా జరిగిన ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి వి.సీతారామయ్య, సింగరేణి డైరెక్టర్లు ఎల్. సూర్యనారాయణ. తిరుమలరావు, రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్లు కె.శ్రీనివాస్ రెడ్డి, బి. వెంకటయ్య, లలిత్ కుమార్, ఎన్.సుధాకర్ రావు, నాగేశ్వర్ రావు, ఎస్.ఓ టూ జీఎం రాముడు. ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, అధికారులు రాజేందర్ రెడ్డి, పి.అర వింద్ రావ్, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 13 (మన సాక్షి గొంతుక)భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 సందర్భంగా అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు నిర్వహించవలసిన సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనలతో శనివారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు, చిత్రాలేఖనం, స్వచ్ఛ భారత్, నమో మారథాన్, దివ్యాంగులకు సన్మానం, అక్టోబర్ 02 న మహాత్మా గాంధీగారికి, లాల్ బహదూర్ శాస్త్రి గారికి నివాళులు అర్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, వీరభద్రం సందీప్ శరత్ సంతోష్ మహేష్ తదిదారులు పాల్గొన్నారు.



## వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలకేంద్రంలోని స్థానిక దుర్గమ్మ దేవస్థానం వద్ద బచ్చన్నపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవ పక్షం కార్యక్రమానికి కార్యశాల సన్నహ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు హాజరై వారు మాట్లాడుతూ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో,గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగేసెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున అలగే, నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.
ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి, రమేష్,%ఎఐఎఎ% జిల్ల ఉపాధ్యక్షులు గణేష్, సినయర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, బేజాడి సిద్ధులు, మండల నాయకులు తిరుపతి, రాము,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు 45 రోజులు శిక్షణ

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంస్వచ్ఛంద సంస్థ యునైటెడ్ ఆఫ్ వే హైదరాబాద్ పద్మశ్రీ మల్లేశం సహకారంతో బచ్చన్నపేట మండలం, లింగంపల్లి గ్రామంలోచేనేత కార్మికులకు ఈ వృత్తిలో పని కల్పించడం గురించి మహిళలకు 45 రోజుల పాటు, ట్రైనింగ్ ఇచ్చి పని కల్పించడం జరిగింది. నెలకు 4000 స్టైఫెన్ ఇవ్వడం కూడా జరుగుతుంది. బిక్షపతి, ఆంజనేయులు, మల్లేశం ,భాస్కర్, కళ్యాణి, మౌనిక ,సంధ్య, అమృత, తదితరులు పాల్గొన్నారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
MANA SAKSHI GONTHUKA TELUGU PAPER
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.


Cell:9948686969 ,96763 33440